క్లుప్తంగా

భోజనశాల నిర్మాణానికి రూ.25 వేల విరాళం



ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న వెంకటసత్యనారాయణ గుప్త

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి మందిరంలో భోజనశాల నిర్మాణానికి నడిగూడెంకు చెందిన కొండ వెంకటసత్యనారాయణగుప్త సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు రూ.25 వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, గౌరవ సలహాదారుడు పసుపులేటి భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

బూరుగడ్డలో ఘనంగా సహస్రనామ పుష్పార్చన



పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ఈఓ, భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో సహస్రనామ ఫల పుష్పార్చన పూజా కార్యక్రమాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, సహస్రనామ ఫల పుష్పార్చన, సేవాకాలం, అలంకరణ, మంగళాశాసనం, ఆరగింపు, తీర్థప్రసాద వినియోగం, తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ధర్మకర్తలు సురబీకుషల్, కార్యనిర్వాహణా ధికారి ఎంపీ లక్ష్మణరావు, యరగాని కిరణ్‌గౌడ్, మాదుగుల కనకయ్య పద్మ, గోవిందరెడ్డి, అర్చకులు హరీష్‌కుమార్ చార్యులు, ఉపేందర్, గో పాకృష్ణ, భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నరసింహరావు మృతికి పలువురి సంతాపం



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, తదితరులు

చిలుకూరు : మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన వేనేపల్లి సుగుణమ్మ భర్త నరసింహరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం గ్రామంలో నిర్వహించిన సంతాప సభలో కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని నరసింహరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతికోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషా నాగేంద్రబాబు, డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డుసభ్యులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



బహుమతులు ప్రదానం చేస్తున్న ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సభ్యులు

హుజూర్‌నగర్ : మాతృ దినోత్సవంలో భాగంగా హుజూర్‌నగర్‌లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు వివిధ ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన మహిళలకు ఆదివారం రాత్రి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వి.నాగేశ్వరరావు, నిర్వాహకులు ముక్కా పృథ్వీకుమార్, టి.సుజాత, పి.నాగరాజు, ఎం.రాజ్యలక్ష్మి, పద్మ, సాయి, సుహాసిని, ప్రవంతి, శ్రీనివాస్, వి.సతీష్, కార్తీక్, ఐవీఎఫ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మఠంపల్లి : కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్ అన్నారు. సోమవారం మఠంపల్లి మండలంలోని వరదాపురంలో జరిగిన ఐఎఫ్‌టీయూ భవన నిర్మాణ కార్మికుల సమావేశానికి ఆయన హాజరై ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. నిరుపేదలు అత్యధికంగా ఉండే కార్మికవర్గానికి అందాల్సిన ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, భూపంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు చింతమల్ల అంజయ్య తదితరులు ఉన్నారు.

క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నడిగూడెం : తెలంగాణ రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సీఎం కప్–2023 మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ప్రభుత్వం ఈ సీఎం కప్ మండల స్థాయి క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి, తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, ఎంపీడీఓ యం.యర్రయ్య, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, స్థానిక సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి, నడిగూడెం సింగిల్ విండో చైర్మన్ పుట్టా రమేష్, ఉప సర్పంచ్ ఎస్‌కే.నసీమా, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహిస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం

చిలుకూరు : రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను, క్రీడాకారులను పోత్సహిస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీకోఆప్షన్ సభ్యులు జానిమియా, ఎంపీడీఓ ఈదయ్య, ఎస్‌ఐ చల్లా శ్రీనివాస్‌రావు, ఆర్‌ఐ సీతయ్య, సర్పంచ్ కొడారు బాబు, ఎంపీటీసీ బెల్లంకొండ రమణ నాగయ్య, డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య, రైతు సమన్వ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, సొసైటీ చైర్మన్ అలసకాని జనార్దన్, డీఎల్‌డీఏ డైరెక్టర్ కస్తూరి నర్సయ్య, మాజీ జెడ్పీటీసీ భట్టు శివాజీనాయక్, పీడీ సురేందర్‌రెడ్డి, పీఈటీలు నాగేశ్వరరావు, శ్రీను, శోభన్, మట్టయ్య, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

బాలుర ఉన్నత పాఠశాలలో..

కోదాడఅర్బన్ : తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత క్రీడాకారులను, గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తున్నది కేసీఆర్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, మాజీ సర్పంచ్ పయిడిమర్రి సత్యబాబు, ఖదీర్, మధు, రమా శ్రీనివాస్, ఎంపీడీఓ విజయశ్రీ, మండ ల విద్యాధికారి ఎండీ సలీంషరీఫ్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికితీయాలని..

హుజూర్‌నగర్ : క్రీడాకారులను తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని క్యాంప్ హైస్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడలను ఆయన ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు వారిలోని నైపుణ్యాన్ని వెలికితీయాలనే ఉద్దేశంతో సీఎం కప్ – 2023 క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, ఎంపీడీఓ శాంతకుమారి, ఎంఈఓ సైదానాయక్, ఎంపీఓ లావణ్య, జెడ్పీటీసీ కె.సైదిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌గౌడ్, డి.రవీందర్‌రెడ్డి, హెచ్‌ఎంలు, పీఈటీలు, క్రీడాకారులు, నాయకులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలకు అధిక ప్రాధాన్యం

పాలకవీడు : గ్రామీణ క్రీడలకు, విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గుడుగుంట్లపాలెంలో గల క్రీడా ప్రాంగణంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను అధికారులతో కలిసి



చిలుకూరులో సీఎం కప్ క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా గోపాల్, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ వెంకటాచారి, ఎస్సై సైదులు, పీఏసీఎస్ చైర్మన్ యరడ్ల సత్యనారాయణరెడ్డి, శేషురెడ్డి, జాన్‌రెడ్డి, సైదిరెడ్డి, నరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిస్తే జిల్లాస్థాయికి ఎంపిక

నేరేడుచర్ల : గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకే సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, ఎంపీపీ లకుమళ్ల జ్యోతి, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య అన్నారు. సోమవారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని రామాపురంలో సీఎం కప్ పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి, వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, కౌన్సిలర్ సాయి, చిల్లెపల్లి, పెంచికల్‌దిన్న పీఏసీఎస్ చైర్మన్లు అనంత్ శ్రీనివాస్, శ్రీకాంత్, ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ అశోక్‌రెడ్డి, నాయకులు రమేష్‌బాబు, నగేష్ తదితరులున్నారు.

మట్టిలో మాణిక్యాలను వెలికితీయడమే ధ్యేయం

మఠంపల్లి : మట్టిలోని మాణిక్యాలను వెలికితీసేందుకే తెలంగాణ ప్రభుత్వం సీఎం కప్ –2023 పేరిట క్రీడలు నిర్వహిస్తుందని ఎంపీపీ పార్వతీకొండానాయక్ అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడురోజుల పాటు 18 నుంచి 35 ఏళ్ల యువతీయువకులకు నిర్వహిస్తున్న కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మామిడి జానకిరాములు, ఎంపీఓ తిప్పని ఆంజనేయులు, మాజీ సర్పంచ్ కొండేటి సుధాకర్‌రెడ్డి, పీఈటీలు సీతారామిరెడ్డి, నాగమణి, వెంకటేశ్వరరావు, మైసయ్య, ఉపేందర్ రెడ్డి, ముక్కంటి, వీరస్వామి, బాలకృష్ణ, బాలరాజు, సతీష్, జయ, ఉషారాణి, విజయలక్ష్మి, కార్యదర్శులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలను సోమవారం ఎంపీపీ కొట్టె పద్మ, ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్‌లు ప్రారంభించి మాట్లాడారు. మండలంలోని గ్రామాలకు చెందిన క్రీడా కారులు ఈ పోటీల్లో పాల్గొని క్రీడలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. క్రీడల్లో రాణించిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

మునగాల : యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని ఎంపీపీ ఎలక బిందు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటి జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాం



హుజూర్‌నగర్ : సీఎం కప్ క్రీడలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



పాలకవీడు : గుడుగుంట్లపాలెంలో క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



నేరేడుచర్ల : క్రీడలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ జయబాబు, ఎంపీపీ లకుమళ్ల జ్యోతి



కోదాడఅర్బన్ : క్రీడాకారులతో కలిసి వాలీబాల్ ఆడుతున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

క్షించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ భూపాల్ రెడ్డి, తహసీల్దార్ జవహర్, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ప్రధానోపాధ్యాయుడు డి.సీతారామరాజు, క్రీడల నిర్వాహకులు, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ఎండీ.ఆజాంబాబా, వ్యాయామ ఉపాధ్యాయులు పాతకొట్ల ప్రకాష్, సునీత, సైదిరెడ్డి, గోవిందరెడ్డి, గ్రామపెద్దలు ఎలక నరేందర్‌రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడలు ఐకమత్యానికి ప్రతీకలు

గరిడేపల్లి : గ్రామీణ క్రీడలు ఐకమత్యానికి ప్రతీకలని క్రీడల కమిటీ చైర్మన్, ఎంపీపీ పెండెం సుజాత, జెడ్పీటీసీ పోరెడ్డి శైలజారవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పొనుగోడు గ్రామంలో స్థానిక సర్పంచ్ జోగు సరోజనిపిచ్చిరెడ్డితో కలిసి సీఎం కప్ – 2023 క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ జి.కార్తీక్, ఎంపీడీఓ కన్మంతరెడ్డి వనజ, ఎంఈఓ చత్రు నాయక్, ఎంపీఓ మౌలానా, ఉప సర్పంచ్ గండ్ర సైదిరెడ్డి, జోగు అరవింద్‌రెడ్డి, పీఈటీలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం చీఫ్ మినిస్టర్ కప్ – 2023 టోర్నమెంట్ పోటీలను ఎంపీపీ కె.వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 15 నుంచి 36 ఏళ్ల మధ్య వయసు కలిగిన యువతీయువకులు ఈ పోటీలలో పాల్గొనేందుకు అర్హులని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.



నడిగూడెం : సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్



మఠంపల్లిలో క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ పార్వతి



మేళ్లచెరువులో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ కొట్టె పద్మ తదితరులు



మునగాల : క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ బిందు



గరిడేపల్లి : పొనుగోడులో క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



హుజూర్‌నగర్ : క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో ఎంపీపీ, ఎంపీడీఓ, నాయకులు, క్రీడాకారులు

హనుమాన్ మాలధారుల ఇరుముడుల మహోత్సవం

కోదాడఅర్బన్ : కోదాడలోని బాలాజీనగర్‌లో గల అంజనేయస్వామి ఆలయంలో ఇరుముడుల మహోత్సవాన్ని ఆంజనేయస్వామి మాలధారులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 41 రోజుల పాటు హనుమంతుని దీక్ష పూర్తి చేసుకున్న మాలధారులు ఇరుముడులతో కొండగట్టుకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన కంచుకొమ్ముల ప్రవంతి ఆంజనేయస్వామికి పట్టువస్త్రాలు ఇరుముడి స్వాముల ద్వారా అందించారు. కార్యక్రమంలో గురుస్వామి నర్సింహస్వామి, నేలచర్ల అజయ్‌కుమార్‌స్వామి, నాగరాజు, జానకీరామారావు, బాల్‌రెడ్డి, భాస్కర్, తారకశ్రీరామ్, వీరన్న, కంచుకొమ్ముల శంకర్, స్వాములు పాల్గొన్నారు.



ఇరుముడి మహోత్సవంలో మాలధారులు

నాగిరెడ్డి పరామర్శ

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన దామెర వెంకన్న (55) అనారోగ్యానికి గురై సోమవారం తన నివాసంలో మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ కోదాడ నియోజకవర్గ నాయకుడు పందిరి నాగిరెడ్డి.. వెంకన్న మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కాగా మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బోళ్ల వెంకటరెడ్డి, గ్రామపెద్దలు సిరికొండ నాగరాజు, ఎంఎస్ విద్యాసంస్థల సీఈఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కాంటాలు వేగవంతం చేయాలని వినతి

మునగాల : జిల్లాలోని ధాన్యం కోనుగోలు కేంద్రాల్లో కాంటాలు వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సుంకేట అన్వేష్‌రెడ్డి ఆదేశానుసారం కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్ సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకేపీ కేంద్రాలలో గత నెలరోజులుగా ధాన్యం కాంటాలు కాక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని, ఎటువంటి నిబంధనలు లేకుండా వెంటనే కాంటాలు వేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, కిసాన్ సెల్ మోతె మండల అధ్యక్షుడు గోని గోపాల్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రవీణ్, ఉపేందర్, ఒరికల రమేష్, నమ్మాని రవి రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భద్రత కోసమే కార్డన్ సెర్చ్

సూర్యాపేటక్రైం : ప్రజల భద్రతకు భరోసా కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ నాగభూషణం అన్నారు. సీఐ రాజశేఖర్‌తో కలిసి సోమవారం తెల్లవారుజామున పట్టణంలోని 9వ వార్డు ఎన్టీఆర్ కాలనీలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సరైన ధ్రువపత్రాలు లేని 42 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడారు. అసాంఘిక కార్యకలాపాలపై, పాత నేరస్తుల కదలికపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. స్థానికంగా ఎలాంటి గొడవలకు పోకుండా ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్‌ఐలు యాట సైదులు, పడిశాల శ్రీనివాస్, యాకుబ్, ఏఎస్‌ఐ కుశలవ్, 50మంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

గరిడేపల్లి : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మండవ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం గరిడేపల్లి మండలంలోని తాళ్లమల్కాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీడీపీ దిమ్మెను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ పుంజుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామ్మూర్తి, రామయ్య, లింగయ్య, శేషయ్య, సాలయ్య, లచ్చయ్య, రామచంద్రు, లక్ష్మయ్య, గోపి, రామానుజం, రాంబాబు, అంజయ్య, సాయి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. హుజూర్‌నగర్‌లోని ఏరియా హాస్పిటల్‌లో రూ.1.25 కోట్లతో నిర్మించనున్న డయాలసిస్ కేంద్రం, బ్లడ్ నిల్వ యూనిట్‌ల నూతన భవన నిర్మాణానికి సోమవారం ఆయన శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ వైద్యసేవలు అందాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కరుణ్‌కుమార్, ఆర్‌ఎంఓ డాక్టర్ ఎస్.రవికుమార్, డాక్టర్ దశరథ, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, కౌన్సిలర్ గాయత్రి భాస్కర్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ..

మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు, సిమెంట్ పరిశ్రమ ప్రస్తుత, రిటైర్డ్ కార్మికులు మొత్తం 60 కుటుంబాలకు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఇళ్ల స్థలాలను ఎమ్మెల్యే సైదిరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మఠంపల్లి మండల నాయకులు మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, గుండా బ్రహ్మారెడ్డి, ఎంపీపీ పార్వతి, సర్పంచ్ దాసరి విజయలక్ష్మి వెంకటరమణ, ఉప సర్పంచ్ రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ అధికారులతో సమీక్ష

హుజూర్‌నగర్ : గ్రామాలన్నీ స్వశక్తితో వికాసం చెందాలనేది సీఎం కేసీఆర్ ఆకాంక్ష అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో ఉపాధి హామీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఈజీఎస్ పనులను అధికారులు తెలిపారు. నియోజకవర్గంలో ఇరిగేషన్ ప్లానిటేషన్ సర్వే పూర్తిచేశామని త్వరలో 14 లక్షల మొక్కల నాటాలనేది లక్ష్యమని చెప్పారు. నియోజకవర్గంలో 29 క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతి కేంద్రాలు, సెగ్రిగేషన్ షెడ్స్ పూర్తి చేశామని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జాబ్‌కార్డులు ఉన్నవారందరికి పని దినాలను కల్పించాలని, శాఖ పరమైన లక్ష్యాలను పూర్తి చేయడంలో ఉద్యోగస్తులు నిబద్ధత, అంకితభావంతో కృషి చేయాలని కోరారు. సమావేశంలో కార్యక్రమంలో ఏపీఓలు సీహెచ్.జ్యోతి, ఎస్.ఉమ, కె.శైలజ, ఆర్.సురేష్, బి.శేఖర్, జి.రాజు, ఎస్.శైలజ పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి



ఏపీఓలతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

సంపూర్ణ అంధత్వ నిర్మూలనే లక్ష్యం

హుజూర్‌నగర్ : తెలంగాణలో సంపూర్ణ అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం కంటి వెలుగు పథకాన్ని అమలు చేస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. పట్టణంలోని 26 వార్డులో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ జె.జక్కుల నాగేశ్వరరావు, క్యాంప్ ఇన్‌చార్జ్ ఇందిరాల రామకృష్ణ, డాక్టర్ సుష్మ, మల్లిక, శివ, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మఠంపల్లి : మండలంలోని పెదవీడు గ్రామంలో సీడీపీ నిధులు రూ.5లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహేష్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బీబీకుతుబ్, మన్నెం శ్రీనివాస రెడ్డి, నాయకులు తదితరులున్నారు.

ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

మునగాల : ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని జగన్నాథపురంలో నిర్వహించిన యాదవుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లి జాతర మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంగమ్మ తల్లి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. గత తొమ్మిది సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వంలో ప్రజలు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందుకుంటున్నారని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంపటి భీష్మారావు, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వీరబోయిన గుర్వయ్య యాదవ్, యూత్ నాయకులు బొల్లం రాజశేఖర్, బెల్లంకొండ ఉపేందర్, గ్రామప్రజలు, భక్తులు, యాదవ కులస్తులు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

గురువారెడ్డి మృతి బాధాకరం



గురువారెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



గురువారెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

మఠంపల్లి : మండలంలోని బక్కమంతులగూడెంలో సింగతల గురువారెడ్డి (40) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిలు వేర్వేరుగా గ్రామానికి చేరుకుని గురువారెడ్డి మృతదేహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ గురువా రెడ్డి మృతి బాధాకరమన్నారు. కాగా అందరితో కలగొలుపుగా ఉండే గురువారెడ్డి మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఉస్తెల సోమిరెడ్డి, సర్పంచ్ బేతవిజయకుమారివెంకటరెడ్డి, ఎంపీటీసీ చింతారెడ్డి నాగిరెడ్డి, మఠంపల్లి సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ కిష్టపాటి సీతారామిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు గంగసాని ఎల్లారెడ్డి, బోగాల వీరారెడ్డి, విజయసింహారెడ్డి, శివప్రసాదరెడ్డి, నున్నగొప్పుల వెంకటరెడ్డి, తదితరులున్నారు.

ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

నేరేడుచర్ల : మండలంలో ప్రభుత్వ భూములను గుర్తించి అర్హులైన పేదలకు వంద గజాల చొప్పున ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిశోర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో గల 243, 244, 253, 479, 633 సర్వే నెంబర్లలో సుమారు 50 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నందున ఆ భూమిని అర్హులైన వారందరికి ఇవ్వాలన్నారు. పాత నేరేడుచర్లలో ఎటువంటి అనుమతులు లేకుండా ఈద్గా నిర్మాణాన్ని చేపడుతున్నారని, ఈ విషయంపై మండల తహసీల్దార్ చొరవ చూపి నిర్మాణాలను నిలుపుదల చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశామన్నారు. పాత నేరేడుచర్ల సమీపంలో డంపింగ్ యార్డును ఏర్పాటు చేయడంతో కమలానగర్, పాత నేరేడుచర్ల, బట్టువానికుంట గ్రామాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతారన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బాల వెంకటేశ్వర్లు, పోకల వెంకటేశ్వర్లు, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు విజయ్, సత్యనారాయణరెడ్డి, నాయకులు తాళ్లూరి రమేష్, నరేందర్‌రెడ్డి, నాగిరెడ్డి తదితరులున్నారు.



మాట్లాడుతున్న పోరెడ్డి కిశోర్‌రెడ్డి

బ్రిజ్ భూషణ్‌ను శిక్షించాలని రాస్తారోకో



కోదాడలో రాస్తారోకో చేస్తున్న వామపక్ష, రైతు సంఘాల నాయకులు

కోదాడఅర్బన్ : మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ, రెజ్లర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌ను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని తెలంగాణ రైతు సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు వి.నర్సింహారావు, ఏఐకేఎంఎస్ నాయకుడు మట్టపల్లి అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వామపక్ష రైతు సంఘాల రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు కోదాడలో సోమవారం రైతు, వామపక్ష సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, సీఐటీయూ నాయకులు గోపి, వెంకన్న, వీరబాబు, ప్రతాప్, రాములు, సైదులు, నవీన్ పాల్గొన్నారు.